క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలకు జెడ్పీ నిధులతో సామగ్రి



రూ.2 లక్షల విలువైన సామగ్రి చూపుతున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని క్యాంప్ ఉన్నత పాఠశాలకు జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి జెడ్పీ నిధులు రూ.2 లక్షలతో సైన్స్, మ్యాథ్స్, సోషల్‌కు సంబంధిత మెటీరియల్‌ను శుక్రవారం పంపించినట్లు హెచ్‌ఎం బి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ నాయకత్వంలో అభివృద్ధి పరుగులు



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జునరావు

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీలోని అన్ని రహదారులను సీసీ రోడ్లుగా మార్చుతామని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు అన్నారు. అప్పటి ఎంపీ ఉత్తమ్ నిధుల నుంచి మంజూరైన రూ.4 లక్షల నిధులతో పట్టణంలోని దద్దనాల చెరువు కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శుక్రవారం కౌన్సిలర్ కొమ్ము శ్రీనుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, మెయిన్ రోడ్డు పనులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.శ్రీనివాస్, టి.రాము, టి.రవి, హనీఫ్, పి.ఆంజనేయులు, వెంకన్న, మహిళలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన లయన్స్ క్లబ్ సభ్యులు కట్టా మధవి, బడావత్ సైదులును శుక్రవారం నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, జోన్ చైర్మన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి జిలకర రామస్వామి, సభ్యులు కొణతం సీతారాంరెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్‌రావు, విశ్వనాథ్, రవీందర్ రెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



కబడ్డీ పోటీలో ప్రతిభ కనబరిచిన గీతాంజలిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి

నడిగూడెం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.ధనవిజయలక్ష్మి అన్నారు. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో పాఠశాల 10వ తరగతి విద్యార్థి కె.గీతాంజలి ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి అండర్- 17 విభాగంలో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించింది. దీంతో శుక్రవారం స్థానిక గురుకుల పాఠశాలలో గీతాంజలిని ఆమె అభినందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ వసంత, రేణుక, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సుధా, కరిష్మా పాల్గొన్నారు.

వెంకటరెడ్డి ఆదర్శనీయుడు



వెంకటరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : సీపీఐ నాయకుడు దివంగత పశ్య వెంకటరెడ్డి ఆదర్శనీయుడు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో పశ్య వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు యల్లావుల రాములు, ధనుంజయ నాయుడు, దేవరం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, సింహాద్రి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మి, పిచ్చమ్మ, సైదిరెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య



నేరేడుచర్ల : పెంచికల్‌దిన్న గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డీపీఓ యాదయ్య, ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి



కోదాడ : తమ్మరలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ



పాలకవీడు : ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ జగదీశ్‌రెడ్డి



హుజూర్‌నగర్ : ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్



నడిగూడెం : చాకిరాలలో దరఖాస్తులు తీసుకుంటున్న ఎంపీపీ జ్యోతి

నేరేడుచర్ల : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారంటీ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ శంకరయ్య, సర్పంచ్‌లు సుంకర వాణి, మాధవి, ఎంపీటీసీ యల్లబోయిన లింగయ్య, డిప్యూటీ తహసీల్దార్ శ్రవంతి తదితరులు ఉన్నారు.

5వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమం

నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 5వ వార్డు నర్సయ్యగూడెంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అలక సరిత, బాణోతు లలిత, వార్డు ఆఫీసర్ హుస్సేన్, సిబ్బంది జనార్దన్, వీరారెడ్డి, విజయ తదితరులు ఉన్నారు.

సమన్వయంతో పనిచేయాలి : ఆర్డీఓ

పాలకవీడు : ప్రజాపాలన కార్యక్రమం విజయవంతానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆర్డీఓ జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని హనుమయ్యగూడెం, అలింగాపురం, సజ్జాపురం గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. దరఖాస్తులను రికార్డుల్లో నమోదు చేసి దరఖాస్తుదారులకు రసీదు అందజేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, సర్పంచ్ సరిత, ఎంపీపీ భూక్యా గోపాల్, జెడ్పీటీసీ బుజ్జి మోతీలాల్, ఎంపీఓ దయాకర్, ఎంపీటీసీ ఉపేందర్, విద్యుత్ సబ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన : ఆర్డీఓ

కోదాడ : ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ కోరారు. శుక్రవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మరలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 6 వార్డులలో నిర్వహించిన ప్రజాపాలలో 1940 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సామినేని ప్రమీల, సామినేని నరేష్, ఏఈ మల్లెల శ్రీనివాసరావు, ఎస్‌ఐ అనిల్‌కుమార్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ : తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ మున్సిపాలిటీలోని పలు వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి పలువురు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ అట్లూరి మంజుల, కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జున్, అజీజ్‌పాషా, ఎస్‌కె సైదా, కృష్ణ, ఎల్లమ్మ, వార్డుల ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రజాపాలన'తో సంక్షేమ పథకాలు

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రజాపాలన కార్యక్రమంతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని కరక్కాయలగూడెం, లక్కవరం, మగ్రిగూడెం, లింగగిరి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఎంపీడీఓ లావణ్యతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంపూర్తయినా ప్రజలు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌డీసీఎంసీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్‌లు కీత జయమ్మధనమూర్తి, గుండెపంగు సౌజన్యనరేష్, అంజిరెడ్డి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మేళ్లచెరువు : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పద్మ సైదేశ్వరరావు కోరారు. శుక్రవారం మండలంలోని యతిరాజపురం తండా, నల్లబండగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కాగా ఆయా గ్రామాల్లో 426 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

చిలుకూరు : మండలంలోని సీత్లాతండా, పోలేనిగూడెం, నారాయణపురం, బేతవోలు గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్‌ల్లో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ ఈదయ్య, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, సిబ్బంది, డీలర్లు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

2398 దరఖాస్తులు స్వీకరణ

నడిగూడెం : మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు మండలవ్యాప్తంగా 2398 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ యాతాకుల జ్యోతి, తహసీల్దార్ హేమామాలిని, ఎంపీడీఓ ఎస్‌డి.ఇమామ్, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, మండల వ్యవసాయాధికారి ఎం.రాజగోపాలరావు, ఏఈ సైదా, ఆర్‌ఐ గోపాలకృష్ణ, ఏపీఎం రామలక్ష్మి, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో అందరికీ న్యాయం

కోదాడరూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని జెడ్పీటీసీ మండలపు కృష్ణకుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని తొగర్రాయిలో ఆరు గ్యారంటీల అమలులో భాగంగా నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. అధికారులు ప్రజలకు ఇబ్బంది లేకుండా పథకాలపై అవగాహన కలిగిస్తూ దరఖాస్తులు తీసుకోవాలని కోరారు. ఎంపీడీఓ విజయశ్రీ, వైస్ ఎంపీపీ మల్లెల రాణి, సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అమరనాయని సంధ్య, వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రావు ఉన్నారు.

పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

మోతె : ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని మోతె మండల ప్రత్యేకధికారి తిర్పతయ్య అన్నారు. శుక్రవారం నర్సింహాపురం, రావికుంటతండా, రాఘవాపురం ఎక్స్ రోడ్డు, బీక్యతండా గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముప్పాని ఆశ, జెడ్పీటీసీ పుల్లారావు, ఎంపీడీఓ హరిసింగ్‌నాయక్, తహసీల్దార్ ప్రకాష్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, ముదిరెడ్డి మధుసుదన్ రెడ్డి, పులి ఈదయ్య, మామిడి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

491 దరఖాస్తులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని కొత్తగూడెం, పీక్లానాయక్‌తండా, యర్రకుంటతండా, రేబల్లె గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా 491 మంది వివిధ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మండల ప్రత్యేక అధికారి నాగేందర్, ఎంపీడీఓ జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

గరిడేపల్లి : అర్హులైన ప్రతిఒక్కరూ ప్రజాపాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ వనజ, తహసీల్దార్ కవిత కోరారు. శుక్రవారం మండలంలోని కొత్తగూడెం, లచ్చాతండా, పొనుగోడు, పరెడ్డిగూడెం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన సభల్లో వారు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, సంతోష్, ఎస్‌ఐ వెంకట్ రెడ్డి, ఎంపీఓ మౌలానా, డిప్యూటీ తహసీల్దార్ మౌనిక, సురేష్, సుజాత, సంపత్, జాన్‌ఖాన్, సుధాకర్, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి : ప్రజాపాలన కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మంగ కోరారు. శుక్రవారం మండలంలోని యాతవాకిళ్లలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో సర్పంచ్ కోలాహలం లక్ష్మీనర్సింహరాజుతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సంధ్యారాణి, కార్యదర్శి నరేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ భాషా



కౌన్సిలర్ భాషాను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న చిన వెంకట్‌రెడ్డి, సందీప్‌రెడ్డి

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని 4వ వార్డు కౌన్సిలర్ షేక్ బాషా శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొణతం చిన వెంకట్ రెడ్డి, నూకల సందీప్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. భాషాకు వారు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, నాయకులు సైదులు, చిన రామకృష్ణారెడ్డి, తాళ్ల సురేష్‌రెడ్డి, నక్క రమాదేవి, కోటి గౌడ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్‌ఎస్ కార్యకర్తలు

మండలంలోని సోమారంలో 300 మంది బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పెద్దపంగ అజయ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దపంగ ప్రవీణ్, యూత్ అధ్యక్షుడు దోరేపల్లి రవి, నాయకులు రహీముద్దీన్, పకీర్, అజీజ్, ఖరీం, సంజీవ్‌రెడ్డి, కృష్ణారావు, శ్రీను, రవి, కరుణాకర్, చార్లెస్ తదితరులు ఉన్నారు.

'మధ్యాహ్న' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గరిడేపల్లి : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్, వట్టెపు సైదులు కోరారు. ఈమేరకు శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో పెట్టే గుడ్డుకు రూ. 7లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వెంకటరమణ, లలితమ్మ, పద్మ, లక్ష్మి, వెంకటమ్మ, సీతమ్మ, నాగమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు హర్షణీయం

హుజూర్‌నగర్ : దివ్యాంగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని పోస్ట్ ఆఫీస్‌లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం హర్షణీయమని దివ్యాంగుల సంఘం నాయకులు వీరాంజనేయులు, ఖాదర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫించన్ తీసుకునే దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసిన పోస్టుమాస్టర్ ఖాజామియాకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గంజాయి విక్రయిస్తే చర్యలు తప్పవు

- ఏఎస్పీ నాగేశ్వరరావు



డీఎస్పీ కార్యాలయంలో యువతకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఏఎస్పీ నాగేశ్వరరావు

కోదాడరూరల్ : గంజాయి సేవించినా, అక్రమంగా రవాణా చేసి విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా ఏఎస్పీ నాగేశ్వరరావు హెచ్చరించారు. గతంలో గంజాయి సేవిస్తూ, విక్రయిస్తూ పట్టుబడిన వారికి శుక్రవారం కోదాడ డీఎస్పీ కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. గంజాయి తాగడంతో దుష్పరిణామాలు ఎదురవుతాయని, సమాజంలో విలువ కోల్పోతారని యువతకు వివరించారు. యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. సమావేశంలో డీఎస్పీ ప్రకాష్, సీఐలు రాము, రామకృష్ణారెడ్డి, ఎస్‌ఐలు ఉన్నారు.

వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి



పుట్టిన రోజు జరుపుకుంటున్న రిటైర్డు ఉద్యోగులను సత్కరిస్తున్న నాయకులు

కోదాడఅర్బన్ : వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలని పలువురు రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో పలువురు విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు కొరవడిన ఈ రోజుల్లో వృద్ధులు సంతోషంగా గడిపేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య, లక్ష్మీనర్సయ్య, రాంబాబు, వరప్రసాదరావు, వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, రఘువరప్రసాద్, అమృతరెడ్డి, నర్సయ్య, హమీద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సువర్ణ ప్రాసన మందు పంపిణీ



చిలుకూరు : సువర్ణ ప్రాసన మందు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం, గోవనం ట్రస్టు సభ్యులు



హుజూర్‌నగర్‌రూరల్ : సువర్ణ ప్రాసన మందు వేస్తున్న గోవనం ట్రస్ట్ సభ్యుడు, హెచ్‌ఎం

చిలుకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గోవనం ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం సువర్ణ ప్రాసన మందును ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవనం ట్రస్టు ప్రాజెక్ట్ డైరెక్టర్ బేతం రామాంజిరెడ్డి మాట్లాడుతూ పుష్యమి నక్షత్రం రోజు ఈ మందు వేసుకుంటే అనేక లాభాలు ఉంటాయని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి, పర్యావరణ ఉద్యమవేత్త, రచయిత కొల్లు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరవరంలోని పాఠశాలలో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని అమరవరం ప్రాథమిక పాఠశాలలో 14 ఏళ్ల వయస్సు గల విద్యార్థులకు గోవనం ట్రస్ట్ సభ్యుడు చిన రామాంజిరెడ్డి పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డితో కలిసి సువర్ణ ప్రాసన ఆయుర్వేదిక్ చుక్కల మందు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, పురుషోత్తమ్‌రావు, సోమశేఖర్, రమణారావు, సైదాబీ, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలకు అయోధ్య అక్షింతలు



అక్షింతలు పంపిణీ చేస్తున్న అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు

నడిగూడెం : అయోధ్యలో జనవరి 22న రామమందిరంలో విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా అక్కడ వేద పండితులచే పూజలు నిర్వహించబడిన రామమందిర స్పర్శ అక్షింతలు నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరానికి చేరాయి. ఈ సందర్భంగా శుక్రవారం అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు మండలంలోని వివిధ గ్రామాలకు అక్షింతల కలశాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదా సురేష్, రౌతు కళ్యాణ్, రాజ్‌కుమార్, పరబ్రహ్మాచారి, సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, మహేష్, చిల్లంచర్ల సత్యనారాయణ, ఆలయ పూజారి రాజశేఖర్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ సుబ్రహ్మణ్యం కోరారు. శుక్రవారం నడిగూడెం, బృందావనపురం గ్రామాల్లో నిర్వహించిన వికసిత భారత్ సంకల్ప యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు వంగవీటి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు దున్నా సతీష్, నాయకులు ఎస్‌కె.లతీఫ్, బండారు శోభారాణి, పరబ్రహ్మాచారి, లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

నేరేడుచర్ల : ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించిన వ్యక్తిపై శుక్రవారం నేరేడుచర్లలో కేసు నమోదైంది. నేరేడుచర్ల ఎస్‌ఐ పచ్చిపాల పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉమ్మడి దామరచర్ల మండలం కేజె రెడ్డి కాలనీకి చెందిన ధనావత్ వాగ్యానాయక్ నేరేడుచర్ల పట్టణంలోని నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు పెట్రోల్ బాటిల్‌తో వచ్చి తనకు ఎన్‌డీసీసీ బ్యాంకు మిర్యాలగూడ బ్రాంచీలో బిజినెస్ లోన్ ఉందని, ఆ లోన్ మాఫీ చేయాలని, చేయకపోతే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. దీంతో సహకార బ్యాంకు ఉద్యోగి పేరం లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మహనీయుల విగ్రహాల ఏర్పాటు అభినందనీయం

- కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి



జాతీయ నాయకుల విగ్రహాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నలమాద పద్మావతి

మునగాల : దేశ స్వాతంత్ర్యం, తెలుగు రాష్ట్ర సాధన, భారత రాజ్యాంగ నిర్మాణం కోసం కృషిచేసిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నాయకులు మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, డా.బాబాసాహెబ్ అంబేద్కర్, పొట్టి శ్రీరాములు విగ్రహాలను శుక్రవారం ఆమె ఆవిష్కరించారు. ముందుగా ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా మండలానికి వచ్చిన పద్మావతికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది, వాసవీ క్లబ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక వాసవీ క్లబ్ అధ్యక్షుడు కాపర్తి మణికుంఠకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పద్మావతి మాట్లాడారు. వాసవీ క్లబ్ సేవకు మారుపేరుగా ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి సమాజంలో తమ స్థాయిని పెంచుకుందన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని ఆర్యవైశ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఉమ్మడి జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీపీ ఎలక బిందు, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల, ఎంపీటీసీలు కాసర్ల కల్పన, ఉప్పుల రజిత, పీఏసీఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, ఆర్యవైశ్య ప్రముఖులు నల్లపాటి శ్రీనివాస్, పాతుగంటి సోమేశ్వరరావు, గరిణె కోటేశ్వరరావు, వెంపటి వెంకటేశ్వరరావు, అర్వపల్లి శంకర్, ఓరుగంటి రవి, చిల్లంచర్ల ప్రభాకర్, గరిణె శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల జైపాల్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, ఎలక నరేందర్‌రెడ్డి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న గోపి

మోతె : చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి అన్నారు. శుక్రవారం మోతె మండలంలోని రావిపహాడ్ గ్రామంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన చిరు ధాన్యాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమకున్న భూమిలో కొంత మేర రాగి, కొర్రలు, సామలు, అరికలు, జొన్నలు, సజ్జలను సాగు చేసి పండించి ఆహారంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యామలేటి కోటేష్, అభ్యుదయ రైతు పందిళ్లపల్లి మల్లారావు, ఏఈఓ కార్తీక్, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



కోటేష్ (ఫైల్)

మఠంపల్లి : రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని గుర్రంబోడుతండా స్టేజీ వద్ద శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. మఠంపల్లి ఎస్‌ఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని భీమ్లాతండాకు చెందిన పానుగోతు కోటేష్ (15) ఎన్‌సీఎల్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. భీమ్లాతండా నుంచి సుల్తాన్‌పూర్‌తండాలోని తన సోదరి వద్దకు బైక్‌పై వెళ్తుండగా గుర్రంబోడుతండా స్టేజీ వద్ద గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టింది. దీంతో అతడు రోడ్డుపై పడడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. తండ్రి మంగ్యానాయక్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మట్టపల్లిలో నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి ఆలయంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణాన్ని శుక్రవారం అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో సుప్రభాత సేవ, నిత్యఅగ్నిహోత్రి, మూలవిరాట్‌స్వామికి పంచసూక్త విధానంగా పంచామృతాభిషేకం చేశారు. లక్ష్మీనరసింహస్వామి, రాజ్యలక్ష్మి చెంచులక్ష్మీ అమ్మవార్లకు అష్టోత్తర, సహస్ర, కుంకుమార్చనలు గావించారు. ప్రధానాలయంలోని ముఖమండపంలో నూతన పట్టు వస్త్రాలతో స్వామిఅమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్లమహోత్సవ సంవాదం చేపట్టారు. విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పంచగవ్యప్రాశన, రుత్విగ్వరణం, మధుపర్కపూజ మాంగల్యధారణ, తలంబ్రాలతో కల్యాణతంతు ముగించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చెన్నూరు విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు తుమాటి లక్ష్మణాచార్యులు, నర్సింహమూర్తి, అంజనేయచార్యులు పాల్గొన్నారు.